


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 188 | 16-08-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## రక్షణ విషయంలో కేంద్రం

# కీలక నిర్ణయం



- మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ

2లో

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు.



వివరాలు 2లో..

# ఎర్రకోట వద్ద స్వాతంత్య్ర వేడుకలు

## వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు.

## సంక్షేమానికి కేరాఫ్

# కాంగ్రెస్ పాలన

ఆలోచనలో స్పష్టత ..
అమలులో పారదర్శకత
రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాంతో పరిపాలన
అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్దరించాం
ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్



వార్త 2లో

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు.



వివరాలు 2లో..

# కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

## మరో వందమందికి తీవ్ర గాయాలు

## కొనసాగుతున్న సహాయక చర్యలు

జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు.

# తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

## రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు.



## హామీల అమలుతో

# పాటు సంక్షేమం

- ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ
- సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం

2లో

ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకలు

## వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్ర్యం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్ర్య దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

# కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

## మరో వందమందికి తీవ్ర గాయాలు

## కొనసాగుతున్న సహాయక చర్యలు

**శ్రీనగర్, అక్షరకలం ప్రతినిధి**

జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

# హామీల అమలుతో పాటు సంక్షేమం

## ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ

## సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం

**సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి**

ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర పక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకంటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ- ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సఖి కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ ఉపాధి ఎవెన్యూ ఎ÷-లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు.

# రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

## మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం

## యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన

## దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు

## ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ .... ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జిస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

# రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

## రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,**

మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.



# ఉన్నత చదువుల కోసం అమెరికాకు కవిత తనయుడు

## ఫామ్‌హౌజ్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్న కవిత

## కెసిఆర్ పిలుపుతో ఫామ్‌హౌజ్‌కు వెళ్లిన పలువురు నేతలు

**గజ్వేల్,**

తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు- కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ-లో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు- తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు- సమాచారం. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీ-వల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు- అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు- అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీ-ఆర్‌లు అంటీ-ముట్టనట్లు-గా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన



**ఆలోచనలో స్పష్టత ..**

**అమలులో పారదర్శకత**

**రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన**

**అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం**

**ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట**

**3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం**

**25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ**

**తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500**

**ఇందిరమ్మ ఇళ్లు**

**డ్రగ్స్‌పై దాడితో యువతను**

**మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..**

**గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్**





హైదరాబాద్,

సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్రం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్య్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేధించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.






అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ట్రంప్ సుంకం.. బ్రెజిల్ బింకం!

మొదటినుంచీ బెదిరిస్తున్నట్టుగానే బ్రెజిల్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 50 శాతం సుంకాలను విధించారు. అయితే, ట్రంప్ వైఖరిపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ లూలా ద సిల్వా ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 కోట్ల మంది జనాభా ఉన్న తమ దేశాన్ని ట్రంప్ అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని, సుంకాల బెదిరింపులతో దారికి తెచ్చుకోవాలని భావిస్తున్నారని లూలా తీవ్రంగా స్పందించారు. తాము ఈ అంశాన్ని అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని, అమెరికా పట్ల విధేయత ప్రదర్శించాల్సిన అవసరం తమకు లేదని కరాఖండిగా తేల్చిచెప్పారు. తాము ప్రతి ఒక్కరినీ గౌరవిస్తామని, ఎదుటివారు కూడా తమను గౌరవించాలని కోరుకుంటామని ఆయన ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ట్రంప్ వ్యవహారశైలి, ఆయన వైఖరి వల్ల కలుగుతున్న ఇబ్బందికర పరిస్థితులను అమెరికన్లతో పంచుకోవడానికి బ్రెజిల్ అధ్యక్షుడు లూలా తొలిసారి 'ది న్యూయార్క్ టైమ్స్'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అమెరికాకు ఎగుమతయ్యే బ్రెజిల్ వస్తువులపై 50 శాతం సుంకాలను విధించారు. అయితే, ఈ సుంకాలు ట్రేడ్ వార్‌లో భాగంగా కాదు, రాజకీయ కారణాల వల్ల కావడం గమనార్హం. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో 2022 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఆ పదవిలో అక్రమంగా కొనసాగేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలని ట్రంప్ కోరుతుండగా బ్రెజిల్ సానుకూలంగా స్పందించడం లేదు. ఇది అమెరికా అధ్యక్షుడి ఆగ్రహానికి కారణమైంది. అయితే, ఈ అంశం చర్చల పరిధిలోకి రాదని లూలా చెబుతున్నారు. బహుశా బ్రెజిల్‌లో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా ఉందని అమెరికా అధ్యక్షుడికి తెలియకపోవచ్చని ఇంటర్వ్యూలో ఆయన అన్నారు. బ్రెజిల్ సార్వభౌమాధికారం విషయంలో జోక్యం చేసుకుంటే ఊరుకోబోమని తెగేసి చెప్పారు. అమెరికా ఆర్థిక, సాంకేతిక, సైనిక శక్తి తమకు తెలుసని కానీ, బ్రెజిల్ ఒక తక్కువస్థాయి దేశంగా మరో దేశంతో చర్చలు జరుపదని చెప్పడం బ్రెజిల్ తెగువకు నిదర్శనం. అమెరికా ఎగుమతులపై ప్రతీకార సుంకాలను అధ్యయనం చేస్తున్నట్టు లూలా ఆ ఇంటర్వ్యూలో చెప్పారు. బహుశా ఏ ప్రపంచ నాయకుడూ లూలా లాగ ట్రంప్‌ను వ్యతిరేకించడం లేదు. లెఫ్టిస్ట్ అయిన లూలా ఈ శతాబ్దంలో అత్యంత కీలకమైన లాటిన్ అమెరికన్ రాజనీతిజ్ఞుడిగా మన్ననలు అందుకుంటున్నారు. ఆయన ప్రసంగాల్లో ఇప్పుడు ట్రంప్‌పై విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆయన సోషల్ మీడియా ఖాతాల్లో బ్రెజిల్ సార్వభౌమాధికారానికి సంబంధించిన పోస్టులే కనిపిస్తున్నాయి. అంతేకాదు, 'బ్రెజిల్ బ్రెజిలియన్లది' అని రాసి ఉన్న టోపీని ఆయన ధరిస్తున్నారు. 2021 జనవరి 6న అమెరికా పరిపాలనా భవనాలపై జరిగిన దాడి గనుక బ్రెజిల్‌లో జరిగి ఉంటే, ట్రంప్ కూడా బోల్సోనారో లాగ విచారణను ఎదుర్కొనేవారని లూలా చెప్పడం విశేషం. ఈ వ్యాఖ్యలపై వైట్ హౌజ్ స్పందించలేదు. ట్రంప్ తన మిత్రుడు బోల్సోనారోకు సహాయం చేయడానికి బ్రెజిల్‌పై టారిఫ్ విధించారు. 50 శాతం సుంకాల వెనుక ఉన్నది ఆర్థిక కారణాలు కాదు, రాజకీయ కారణాలనేది బహిరంగ రహస్యం. ట్రంప్, బోల్సోనారో రాజకీయ జీవితాలను పరిశీలిస్తే.. వారిద్దరూ రెండోసారి వరుసగా ఎన్నికవలేదు. అంతేకాదు, ఓటమిని అంగీకరించేందుకు నిరాకరించారు. ఎన్నికల విజేతలు తమ పదవులను అలంకరించకుండా అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగా వారి మద్దతుదారులు పరిపాలనా భవనాలపై దాడి చేశారు. 2023లో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో మద్దతుదారులు ప్రభుత్వ కార్యాలయాలపై దాడి చేశారు. దీనిపై ఆయన విచారణను ఎదుర్కొంటున్నారు. బోల్సోనారో దోషిగా తేలితే ఆయన దశాబ్దాల పాటు జైలులో మగ్గాల్సి ఉంటుంది. కేసు విచారణలో ట్రంప్ జోక్యాన్ని ఆశిస్తున్నట్టు గత జనవరిలో బోల్సోనారో చెప్పారు. ఆ సమయంలో ఆయన మాటలను ఎవరూ పట్టించుకోలేదు. అయితే, ఇప్పుడు నిజంగానే ఈ కేసులో ట్రంప్ జోక్యం చేసుకున్నారు. జూలై 9న బ్రెజిల్ అధ్యక్షుడు లూలాకు రాసిన లేఖలో బోల్సోనారోపై నమోదైన కేసు గురించి ట్రంప్ ప్రస్తావించారు. గతంలో తనపైనా ఇలాంటి కేసు నమోదైందని గుర్తుచేశారు. అంతేకాదు కేసు విచారణ జరుగుతున్న తీరును కూడా ఆయన తప్పుపట్టారు. ఈ నేపథ్యంలోనే బ్రెజిల్‌పై ట్రంప్ సుంకాలు విధించారు. బ్రెజిల్‌పై సుంకాలు విధిస్తానని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో బెదిరించడం సరికాదని లూలా పేర్కొన్నారు. ట్రంప్ ప్రవర్తన.. చర్చలు, దౌత్యపరమైన అన్ని ప్రమాణాలను ఎప్పుడో ఉల్లంఘించిందని చెప్పారు. 'మీకు వాణిజ్య, రాజకీయపరమైన విభేదాలు ఉంటే, సమావేశం ఏర్పాటుచేసి, మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. అంతేకానీ, సుంకాలు విధించడం, అల్టిమేటం జారీచేయడం సరికాదు' అని లూలా స్పష్టం చేశారు. బోల్సోనారోకు సహాయం చేయడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాల వల్ల కాఫీ, మాంసం, నారింజ సహా బ్రెజిల్ నుంచి గణనీయంగా అమెరికా దిగుమతి చేసుకుంటున్న ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని, అందుకు అమెరికన్లు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని లూలా హెచ్చరించారు. వాస్తవానికి అమెరికా లేదా బ్రెజిల్ ప్రజలు ఆ భారం మోయాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. 2024 అమెరికా ఎన్నికల్లో ట్రంప్ ప్రత్యర్థి కమలా హారిస్‌కు లూలా బహిరంగంగా మద్దతు పలికారు. అయితే, జనవరిలో ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందు ఆయనకు అభినందన లేఖ పంపినట్టు కూడా ఆయన చెప్పారు. బిల్ క్లింటన్ తర్వాత ట్రంప్ మాత్రమే తనతో సత్సంబంధాలు లేని అమెరికా అధ్యక్షుడని లూలా చెప్పారు. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ట్రంప్ అందుకు సిద్ధంగా లేరని ఆరోపించారు. అయితే, బోల్సోనారో కేసును పర్యవేక్షిస్తున్న బ్రెజిల్ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ మోరేస్ వైట్ హౌజ్‌కు లక్ష్యంగా మారారు. అణచివేత, మానవ హక్కులను ఉల్లంఘించే ఏకపక్ష నిర్బంధాలు, రాజకీయ ప్రేరేపిత కేసుల విచారణ తదితర కారణాలు చూపుతూ ఆయనపై అమెరికా ఆంక్షలు విధించింది. బోల్సోనారో కుమారుడు ఎడ్వర్డో బోల్సోనారో ఈ ఆంక్షల కోసం చాలాకాలంగా అమెరికాలో లాబీయింగ్ చేయిస్తున్నారు. ఇప్పటికే బ్రెజిల్ సుప్రీంకోర్టు ఇతర న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యుల వీసాలను అమెరికా నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ఒక దేశ సుప్రీంకోర్టు ఆ దేశంలోనే కాకుండా, ప్రపంచం వ్యాప్తంగా గౌరవించబడాలని లూలా స్పందించారు. అయితే, ఇరుదేశాల మధ్య తీవ్రరూపు దాల్చిన ఈ వివాదం భవిష్యత్తులో ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.



# ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?

## మీరు అసెంబ్లీకి వస్తారా రారో చెప్పండి
## మీవల్ల రెండుప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి
## జగన్ తీరుపై మండిపడ్డ స్పీకర్ అయ్యన్న పాత్రుడు



**అమరావతి,**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అసెంబ్లీకి వస్తారా..? రారా అన్నది స్పష్టత ఇవ్వాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి.. ముందు ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజాస్వామ్య దేవాలయంకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా? ఆ సభ్యులు ఇచ్చే గౌరవం ఇంతేనా? అని అయ్యన్న ఫైర్ అయ్యారు. వచ్చేనెల 17, 18 నుండి అసెంబ్లీ సమావేశాల జరగవచ్చు అని స్పీకర్ అన్నారు. భారత దేశంలో ఏ పౌరుడు అయినా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బావుంటుంది.. కానీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే చాలా అసహ్యంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఎన్ని అరాచకాలు జరిగాయి.. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తుందని మాజీ సీఎం ఎలా అంటారు అని నిలదీశారు? ఆ రోజు అక్కడ ఒక్క నామినేషన్ వేయలేదు.. టీవీలో చూశాను సీఎంపై అలా మాట్లాడడం ఏంటి? నీకు మెంటల్ వచ్చిందా..? ఇది పద్ధతి కాదు అని హితవుచెప్పారు.. అసలు నీ పార్టీ ఎజెండా ఏంటి..? నీ ఆలోచన ఏంటి? అని ప్రశ్నించారు.. గొప్ప నాయకులే ఓడిపోతారు, గెలుస్తారు.. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ లాంటి నేతలే ఓడిపోయారు.. కానీ, పులివెందులలో ఎప్పుడైనా ఇన్ని నామినేషన్లు వేశారా? అని ప్రశ్నించారు. అంతేకాదు, ఇప్పుడు 11 నామినేషన్లు పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి రోజు అసెంబ్లీలో మీ సభ్యుల కోసం 2 ప్రశ్నలు వస్తాయి.. 10 ప్రశ్నల్లో 2 ప్రశ్నలు మీ సభ్యులకు సంఖ్యాపరంగా కేటాయిస్తాం.. అయితే, వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారు.. కానీ, ప్రశ్నించడానికి అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ మూలంగా రెండు ప్రశ్నలు వేస్ట్ అవుతున్నాయి.. ఆ రెండు ప్రశ్నలు మీరు రాకపోతే చెప్పండి.. ఆ ప్రశ్నలు మరో పార్టీకి కేటాయిస్తాం అన్నారు. సభ్యులు అందరూ అసెంబ్లీకి రావాలి అని కోరుతున్నా.. మీరు వస్తారా... రారా నాకు క్లారిటీ- ఇవ్వండి.. వీటిపై నేను నిర్ణయం తీసుకోవాలి.. మీ వల్ల ప్రశ్నలు మురిగిపోతున్నాయి అని ఫైర్ అయ్యారు స్పీకర్.. అసెంబ్లీలో చాలా కీలకం ప్రింటింగ్ ప్రెస్.. నేను స్పీకర్ గా వచ్చాక ప్రింటింగ్ ప్రెస్ అన్ని తుప్పు పట్టి ఉన్నాయి. ప్రభుత్వం ఫైనాన్స్ వాళ్లతో మాట్లాడి కొత్త మెషిన్ లు తెచ్చాం.. నూతనంగా వున్న టెక్నాలజీ ఉన్న మెషీన్ తీసుకున్నాం.. నిముషాల్లో కొన్ని వేల పేపర్ లు ప్రింట్ చేసే మెషీన్ ఇది.. ఆటోమేటిక్ మెషీన్ పనిచేస్తుంది. తక్కువ స్థలం లో మెషిన్ పెట్టుకోవచ్చు. దీనితో పాటు- కర్నూలులో ఒకటి.. విజయవాడ లో ఒకటి.. ప్రభుత్వ ముద్రణ చేసే ప్రెస్ లు ఉన్నాయి.. అవి తప్పుపట్టు ఉన్నాయి. వాటిని కూడా రెనోవేట్ చేస్తాం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కేవలం 75 రోజులు పనిదినాలు మాత్రమే నడిచాయి.. భారతదేశంలో ప్రతి అసెంబ్లీ తక్కువలో తక్కువ 60 రోజులు జరగాలి అని పాట్నాలో తీర్మానించాం.. కొత్త ప్రభుత్వంలో ఇప్పటికీ 31 రోజులు సమావేశాలు జరిగాయని తెలిపారు. పులివెందులలో ఓడారని జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. నామినేషన్లు కూడా వేయనీయ కుండా పాలించారని చెప్పారు. పులివెందుల ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది? ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు బాధాకరం. ప్రజాస్వామ్యవాదులంతా ఆ వ్యాఖ్యలను ఖండించాలి. సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. జగన్, వైకాపా నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో? రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైకాపా అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైకాపాకు 2 ప్రశ్నలు కేటాయిస్తాం. రాకపోతే ఆ 2 ప్రశ్నలు ఇతర పార్టీలకు ఇచ్చేస్తామని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు డాక్టర్ నరేష్ మామిడి



**అక్షర కలం ఆగస్టు 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం జాతీయ పతాకాన్ని వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా ఫ్రీడమ్ చెకప్ ద్వారా 13, 14, 15, తారీకులలో ఓపి ఉచిత సౌకర్యం కల్పించినట్లు, అదేవిధంగా ఈనెల 14న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 30 మంది వలస కార్మికులకు ఉచితంగా ఓపి, చికిత్స, ల్యాబ్, మందుల, సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల కృషి ఫలితంగానే బ్రిటిష్ వలస పాలకుల నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెన్నెల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు బయ్య నారాయణ, బయ్య దయాకర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## లైట్ మోటార్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అక్షర కలం ఆగస్టు 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద సూర్యాపేట పట్టణ లైట్ మోటార్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షారుక్ ,జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం



పోరాడారని, అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్, లైట్ మోటార్స్ యూనియన్ అధ్యక్షులు షారుక్ ,మాజీ అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రవీణ్ ,షేక్ సిద్ధిక్, కప్పల ఉపేందర్, చిన్ని ఫణి, బాలు నాయక్, ఆర్ సైదులు ,జి సైదులు ,బడుగుల చంద్రశేఖర్, రంజాన్ ,ముజుభాయ్, కోడి సైదులు ,ఆర్ మహేష్, ఖదీర్ పాషా, భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణపాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిథిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణమైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిథిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది. ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి.

అక్షరకళం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!

భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా..? ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా..? మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన



సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హెూటల్, బ్రూక్లీన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ



తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ పలకనున్నాడా?

ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా? తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్-విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి



టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది.ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత, %దీజజ×% అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం. ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.




## చెన్నై సూపర్ కింగ్స్ చాలా లక్కీ: ఏబీ డివీలియర్స్

సౌతాఫ్రికా యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఆస్ట్రేలియాపై సూపర్ సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియా వేదికగా మరారా క్రికెట్ గ్రౌండ్‌లో ప్రత్యర్థి జట్టుతో జరుగుతున్న రెండో టీ20లో ఈ సఫారీ కుర్రాడు అద్భుతంగా ఆడాడు. కేవలం 41 బంతుల్లోనే తన కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసి ఔరా అనిపించాడు. బ్యాటింగ్‌కు దిగిన మొదటి 25 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన.. బ్రెవిస్ ఆ తర్వాత ఆడిన తక్కువ బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో చెలరేగి 125 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ సెంచరీ తో తాను ఒక స్టార్ బ్యాటర్ అని నిరూపించుకుంటూ డెవాల్డ్ బ్రెవిస్. అయితే ఈ సఫారీ కుర్రోడు బ్యాటింగ్ కు ఫిదా అయిన దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశాడు. ఈ యువ క్రికెటర్ పై ప్రశంసలు కురిపిస్తూనే ఇతడిని ఐపీఎల్ వేలంలో వదిలేసిన




జట్లకు చురకలు అంటించాడు. కాంట్రాక్ట్ ను వదులుకున్న 9 ఐపీఎల్ జట్టు వారి దురదృష్టకరమని అన్నాడు. కేవలం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చాలా లక్కీ అని డివిలియర్స్ పేర్కొన్నాడు. వేలంలో డివాల్డ్ బ్రెవిస్ ని తీసుకోవడానికి ఐపీఎల్ లోని ఇతర జట్టుకు కూడా అవకాశం వచ్చిందని డివిలియర్స్ అన్నాడు. కానీ అతనిపై ఎవరు ఆసక్తి చూపకపోవడంతో చెన్నై



సూపర్ కింగ్స్ అతడిని వేలంలో కొనుగోలు చేసింది. అయితే అతను ఐపీఎల్ లో పెద్ద మాస్టర్ అయ్యే అవకాశం ఉందని ఏబీ డివిలియర్స్ తన ఎక్స్ ఖాతాలో చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ గత 18వ ఎడిషన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు దారుణంగా విఫలమైంది. అయితే ఆ జట్టులో బ్రివిస్ ఒక వరంలా దొరికాడు. జూనియర్ ఎబి డివిలర్స్ గా అతనికి పేరు ఉంది. మెగా ఆక్షన్ లో ఒక్క జట్టు కూడా తనపై ఆసక్తి చూపలేదు. కానీ ఐపీఎల్ 2025 సీజన్ మధ్యలో బ్రెవిస్ ను చెన్నై తీసుకొని పెద్ద జాక్పాట్ కొట్టేసింది. ఆ సీఎస్కే జట్టులో చేరినప్పటి నుంచి ఈ దక్షిణ ఆఫ్రికా యువ క్రికెటర్ చెలరేగి ఆడడం మొదలెట్టాడు. అదే ఫామ్‌ను ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లోనూ కొనసాగిస్తున్నాడు బ్రెవిస్.



## పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట

# గుహలు.. మన తెలంగాణలోనే!

గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.



### చల్లని చందంపేట

కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది.గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతు న్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి . ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ా% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం. దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

### మైమరిపించే మైలారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. నల్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి. ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి. వాటిలో ఎగిరే పక్షులు, నగిషీలు, నేల మీద వాలిన డేగ, సింహం, మనిషి ముఖం వంటి ఆకృతులు ముఖ్యమైనవి. సున్నపు గుహలను అభివృద్ధి చేస్తే బొర్రా గుహలు, బెలూం గుహలను మైమరిపించేట్లు పర్యాటకులను ఆకట్టుకుంటాయనడంలో అతిశయోక్తి లేదు.

# భక్తులకు గుడ్‌న్యూస్.. గానుగాపూర్ దత్త దర్శనానికి ఆర్టీసీ స్పెషల్ బస్..!

### ప్యాకేజీ ధర ఎంతంటే..?

దత్తాత్రేయస్వామి భక్తులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సును నడుపనున్నట్లు పేర్కొంది. ఈ నెల 17న అమావాస్య సందర్భంగా ప్రత్యేకంగా సర్వీసును నడిపించనున్నట్లు తెలిపింది. గానుగాపూర్‌తో పాటు మహారాష్ట్రలోని పండరీపూర్, తుల్జాపూర్ ఆలయాల దర్శనం కూడా కల్పించనున్నది. సర్వీసు నంబర్ 92221 గల ఈ ప్రత్యేక బస్సు.. ఈ నెల 16న సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి గానుగాపూర్‌కు బయలుదేరనున్నది.17న దత్తాత్రేయస్వామి దర్శనానంతరం.. అదే రోజు మధ్యాహ్నం12 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు పండరీపూర్ చేరుకుంటుంది. అక్కడ పాండురంగస్వామి దర్శనం అనంతరం రాత్రి10 గంటలకు తుల్జాపూర్‌కు వెళ్తుంది.

తుల్జాభవానీ దర్శనానంతరం 18న మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరనున్నది. అదే రోజు రాత్రి 8.30 గంటలకు ఎంజీబీస్‌కు చేరుకుంటుంది. గానుగుపూర్ ప్రత్యేక ప్యాకేజీ ధరను రూ.2500గా టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.ఈ ధరలో ప్రయాణ సదుపాయం మాత్రమే సంస్థ కల్పిస్తోంది. దర్శనం, భోజన, వసతి సదుపాయాలు భక్తులదే బాధ్యత ఉంటుందని యాజమాన్యం తెలిపింది. గానుగాపూర్ ప్రత్యేక బస్ ముందస్తు రిజర్వేషన్‌ను టీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ లో చేసుకోవచ్చని తెలిపింది. లేదంటే ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్ స్టేషన్లలోని కౌంటర్లలో ఈ టికెట్లను పొందవచ్చని చెప్పింది. ఈ ప్రత్యేక బస్సుకు సంబంధించిన పూర్తి వివరాలకు 9440566379, 9959226257,9959224911 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరింది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక








# ఆ హీరోయిన్‌ని దారుణంగా విమర్శించిన మృణాల్.. కౌంటర్ ఇచ్చిన బిపాసా

తెలుగు ప్రేక్షకుల మదిలో సీతా మహాలక్ష్మిగా నిలిచిన మృణాల్ ఠాకూర్, ఇటీవల సినిమాల కంటే ఎక్కువగా వ్యక్తిగత విషయాలతో హాట్ టాపిక్ అవుతున్నారు.అక్కినేని సుమంత్‌తో పెళ్లి అంటూ వచ్చిన గాసిప్స్‌కి, ధనుష్‌తో డేటింగ్ అంటూ బాలీవుడ్‌లో చక్కర్లు కొట్టిన వార్తలకు క్లారిటీ వచ్చినట్లు కనిపించినా%ొ% తాజాగా ఆమె పాత వీడియో ఒకటి వెలుగులోకి వచ్చి మళ్లీ చర్చనీయాంశంగా మారింది. "బిపాసా కంటే నేనే అందంగా ఉంటాను" అంటూ చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. మృణాల్ టీవీ సీరియల్స్‌లో నటిస్తూ కెరీర్ ప్రారంభించిన కాలంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై కాస్త ఘాటు వ్యాఖ్యలు చేసింది.ఎవరైనా కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటే%ొ% బిపాసాను చేసుకోండి! నేను బిపాసా కంటే బెటర్‌గా ఉంటాను. ఆడవాళ్లు తనలా నాజుగ్గా ఉండాలని.. బిపాషా మాదిరి కండలు తిరిగిన వారిలా ఉండకూడదని.. ఆమెను చూస్తే మగవారిలా అనిపిస్తుందని మృణాల్ కామెంట్ చేసింది. ఇప్పుడు ఈ కామెంట్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇది చాలా పాతదే అయినా ఇప్పుడు తెరపైకి వచ్చింది.ఈ వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో బిపాసా బసు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ మోటివేషనల్ కోట్ షేర్ చేశారు. బలమైన స్త్రీలు ఒకరికొకరు మద్దతుగా నిలబడాలి.మహిళలు బలంగా కనిపించడం తప్పు కాదు.శారీరక, మానసిక బలం కోసం కండలు అవసరం. పాతకాలపు ఆలోచనలు మార్చండి అనే కొటేషన్ పెట్టింది. నెటిజన్ల అభిప్రాయం ప్రకారం, ఇది మృణాల్ వ్యాఖ్యలకు కౌంటర్ లా ఉందని భావిస్తున్నారు.





# అఖండ 2లో శివ సాక్షాత్కారం?

అగ్ర నటుడు బాలకృష్ణ కెరీర్‌లో 'అఖండ' సినిమా ఓ అద్భుతం. కోవిడ్ కారణంగా వెలవెలబోతున్న సినిమా థియేటర్లకు మళ్లీ జనకళను తెచ్చిన సినిమా అది. అందుకే.. బాలకృష్ణకు అభిమానులున్నట్టే.. 'అఖండ' సినిమాకు కూడా ప్రత్యేకంగా అభిమానులున్నారు. వచ్చే నెల 25న ఆ సినిమాకు సీక్వెల్‌గా 'అఖండ 2 - తాండవం' రానుంది.ఈ సినిమాపై అంచనాలు సాధారణంగా లేవ్. రీసెంట్‌గా విడుదలైన టీజర్ కూడా రికార్డు స్థాయి వ్యూస్‌ని సాధించింది. 'అఖండ 2' గురించి ఎలాంటి అప్‌డేట్ విడుదలైనా.. అది క్షణాల్లో వైరల్ అయిపోతున్నది. 'అఖండ 2' ప్రభావం ఆడియన్స్‌లో అలా ఉంది. తాజా ఈ సినిమాకు సంబంధించిన తాజా సమాచారం వెలుగు చూసింది. 'అఖండ' సినిమా విజయానికి ప్రధాన కారణం అమ్మ సెంటిమెంట్. దాన్ని సీక్వెల్‌లో మరింత గొప్పగా ఆవిష్కరించనున్నారట దర్శకుడు బోయపాటి శ్రీను. ఆ ఎపిసోడ్స్ కూడా చాలా బాగా వచ్చినట్టు చిత్రయూనిట్ చెబుతున్నది. వీటితోపాటు యాక్షన్ సీన్స్ కూడా 'అఖండ'ను మించే ఉంటాయట.



# చిట్టిబాబు కథ కొనసాగితే!?

అన్నను చంపించిన ఎమ్మెల్యే చావు బతుకుల్లో ఉంటే.. అతన్ని హాస్పిటల్‌లో చేర్చి, సేవ చేసి, బతికించి, బతుకుపై ఆశ కలిగించి, చివరకు ఎందుకు చంపుతున్నానో వివరంగా చెప్పి మరీ చంపుతాడు 'రంగస్థలం' సినిమాలో హీరో చిట్టిబాబు. ఎమ్మెల్యేని గప్‌చుప్‌గా చంపేసి రామలక్ష్మితో ఎస్కేప్ అవ్వడంతో 'రంగస్థలం' కథ అప్పటికి ముగిసింది.మరి ఆ తర్వాత ఏం జరిగింది? ఎమ్మెల్యేని చంపిన చిట్టిబాబు జీవితం తర్వాత ఎలాంటి మలుపులు తీసుకుంది? ఈ ప్రశ్నలకు సమాధానం ఇప్పుడు తయారవుతోంది. అవును.. 'రంగస్థలం' సీక్వెల్‌ని సిద్ధం చేసేపనిలో నిమగ్నమయ్యారు దర్శకుడు సుకుమార్. ప్రస్తుతం రామ్‌చరణ్ 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతున్నది. శిష్యుడు సినిమా పూర్తవ్వగానే.. రామ్‌చరణ్ గురువుగారి సినిమా మొదలుపెడతారట. అంటే చిట్టిబాబునీ, రామలక్ష్మినీ 'రంగస్థలం' కొనసాగింపులో మళ్లీ చూడబోతున్నామన్నమాట. ఈ వార్తే నిజమైతే, ఇంతకు మించిన శుభవార్త మెగా అభిమానులకు మరొకటుండదు.

# ప్రశ్నిస్తే పొగరంటారు..

'గతంతో పోలిస్తే నేను చాలా మారాను. నా ఆలోచనా విధానంలో చాలా మార్పు వచ్చింది.' అన్నారు మలయాళ మందారం అనుపమ పరమేశ్వరన్. తనలో ఈ మార్పుకు గల కారణాలను కూడా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారామె. 'పైకి కనిపించేంత అందంగా కథానాయికల జీవితం ఉండదు. ఇక్కడ అడుగడుగునా అవమానాలే.వాటన్నింటినీ భరించి నిలబడితేనే కొన్నాళ్లపాటు హీరోయిన్లుగా కెరీర్ సాగించగలం. ఉన్నది ఉన్నట్టు లొకేషన్లో మాట్లాడితే 'పొగరు' అంటారు. చెప్పిన టైమ్‌కి లొకేషన్‌కి వస్తే రెండుమూడు గంటలు ఖాళీగా కూర్చోబెడతారు. టైమ్‌కి షూటింగ్ ఎందుకు ప్రారంభించలేదని అడిగితే.. 'యాటిట్యూడ్' అంటారు. సహ నటులు ఆలస్యంగా వస్తారని తెలిసినా, మనల్ని మాత్రం టైమ్‌కి రమ్మంటారు. ఇదో శాడిజం. ఎవరికోసమే మన టైమ్ వేస్ట్ చేసుకోవడం, సంబంధం లేనివారి కోసం ఎదురు చూడటం నిజంగా నరకం. ఈ విషయంలో చాలాసార్లు బరస్టయి అవమానాలు ఎదుర్కొన్నాను. ఇప్పుడైతే పట్టించుకోవడం మానేశాను. ఇండస్ట్రీలోనే కాదు, బయట కూడా మహిళల విషయంలో ఇదే తంతు.' అంటూ అసహనం వ్యక్తం చేశారు అనుపమ పరమేశ్వరన్.





# 'మిరాయ్'లో భాగమైన కరణ్ జోహార్

'హను-మాన్'ఫేం తేజ సజ్జా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'మిరాయ్'. ఇందులో తేజ సజ్జా సూపర్ యోధాగా కనిపించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2డి, 3డి ఫార్మాట్‌లలో, ఎనిమిది భాషల్లో వచ్చే నెల 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. బాహుబలి, దేవర చిత్రాలను బాలీవుడ్‌లో విడుదల చేసిన అగ్ర నిర్మాత కరణ్ జోహార్ 'మిరాయ్' చిత్రాన్ని హిందీలో విడుదల చేస్తుండటం విశేషం. మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయిక. శ్రియ శరణ్, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి రచన: మణిబాబు కరణం, సంగీతం: గౌరహరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి.

# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మిట్టకోల సతీష్ కుమార్

**అక్షర కలం ఆగస్టు 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్**

సూర్యాపేట జిల్లా కేంద్రం కూడ కూడ రోడ్డు సెంటర్లో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ పద్మశాలి సంఘం కుల బంధువులందరికీ 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ఎందరో మహానుభావుల త్యాగఫలమే భారత దేశ స్వాతంత్రానికి కారణమన్నారు అందులో ముఖ్యంగా పద్మశాలి సంఘం ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరన్నారు లక్ష్మణ్ బాపూజీ స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు అలాగే తెలంగాణ స్వరాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో కూడా బాపూజీ పాత్ర ఆయన సేవలు



మరువలేనిది అన్నారు అందుకే స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అలాంటి మహానుభావుని విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విడమ్ శరత్, కోశాధికారి మిట్ట కోల మధుబాబు, యువజన అధ్యక్షుడు మిట్ట కోల వెంకటేష్, కేతం రమేష్ పాల్గొన్నారు.

# పాఠశాలకు 30 కుర్చీలు బహుకరించిన పూర్వ విద్యార్థులు...



**అక్షర కలం/ ప్రతినిధి :**

నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీలో శుక్రవారం నాడు పైలాన్ కాలనీ నందు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పైలాన్ కాలనీ నందు శ్రీ వేమూరు అభి రామేశ్వర రావు ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల నందు ఆ పాఠశాల హెచ్ఎం శ్రీ శేషు అధ్యక్షతన స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీ బీసీ సంఘం అధ్యక్షులు నార్ల రామదాసు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పింది చక్కగా విని మంచిగా మార్కులు సాధించాలని తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులైన బుచ్చిబాబు, కరుణాకర్ ,శివ 30 ప్లాస్టిక్ కుర్చీలను పాఠశాల హెచ్ఎం కి బహుకరించారు. బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ తరుపున విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించే విధంగా గోల్డ్ స్టార్ బ్యాడ్జెస్ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశ పెట్టారు. %ఖీూ%-1 లో మార్కులు పొందిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులను బ్యాడ్జీ లు, మరియు బహుమతులతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షులు నార్ల రామదాసు పూర్వ విద్యార్థులను బుచ్చిబాబు, కరుణా, కరుణాకర్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజబాబు, శ్రీనివాసరెడ్డి, అంజయ్య లాలు నరేష్ రాజేష్ భాగ్య వరలక్ష్మి అజయ్ రాణి, వజ్రమ్మ, సిఆర్పి,రమ్య,కురుమారెడ్డి, జహంగీర్ పాల్గొన్నారు.

# క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి ఆర్కిటెక్ట్‌తో కలిసి ప్రభుత్వ పాఠశాల పరిశీలన....

**పాఠశాల భవనాలు**

**దేవాలయాలు గా ఉండాలి**

**ప్రతి పాఠశాలను సర్వే చేసి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలి**

**ట్రెడిషనల్, హిస్టారికల్ భవనాల లాగా పాఠశాల భవనాలు ఉండాలి**

**ప్రతి మండల కేంద్రంలో అభివృద్ధి చేసే ఈ పాఠశాలలో 1000 మంది విద్యార్థులు**





**చదివేల మౌలిక సదుపాయాల కల్పన**

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు**

నాంపల్లి,5అక్షర కలం/ ప్రతినిధి

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు... ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల పైన పలుమార్లు సమీక్షలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి గారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి అని నిర్ణయానికి వచ్చారు... దీంట్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు...మొదటగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఈరోజు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళి గారితో కలిసి నాంపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు పక్కనే ఉన్న సబ్ స్టేషన్ స్థలాన్ని కూడా పరిశీలించారు.. ప్రతి పాఠశాలను సర్వే చేయించి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలు గా ఉండాలని, మండల కేంద్రాలలో నిర్మించే క్లస్టర్ పాఠశాల ట్రెడిషనల్ హిస్టారికల్ భవనాల లాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించబోతున్నామన్నారు... ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలా, మెయింటెనెన్స్ ఫ్రీ ఉండేలా నిర్మాణాలు ఉంటాయని... వాస్తు ప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చే ఫీలింగ్ కలగాలని అభిప్రాయపడ్డారు.. మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలల ను ఆర్కిటెక్ట్ మురళి గారికి దగ్గరుండి చూయించి పలు సూచనలు చేశారు రాజగోపాల్ రెడ్డి గారు.. రాజగోపాల్ రెడ్డి గారితో పాటు పాఠశాలను పరిశీలించిన వారిలో స్థానిక నాయకులు ఉన్నారు..

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వృధా కానివ్వం - రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్షర కలం**

మన స్వాతంత్ర్య పోరాటం కేవలం ఒక పోరాటం కాదు. అది లక్షలాది మంది జీవితాల త్యాగాల నుంచి పుట్టిన అద్భుతమైన చరిత్ర. 79 వా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరులు త్యాగాల పునాదుల మీదనే మనం ఈ స్వతంత్ర భారతావనిని నిర్మించుకోవాలని రవికుమార్ యాదవ్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొండాపూర్, మాదాపూర్, వివేకానంద నగర్, కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ హైదర్ నగర్ ,మియాపూర్, మక్తా హఫీజ్ పేట్,,గచ్చిబౌలి డివిజన్ లలో స్వాతంత్రపు వేడుకలు పాల్గొని నియోజకవర్గ ప్రజలకు , తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నాగుల్ గౌడ్, రాఘవేందర్ రావు, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, మాణిక్ రావు, జే.శ్రీను, రాము,డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా, ఓ బి సి మోర్చా, యువ మోర్చా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**కలెక్టరేట్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్.**





**అక్షరకలం, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**

స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.సంగారెడ్డి కలెక్టరేట్లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని ఉద్యోగులను నిర్దేశించి కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఉద్యోగి పని చేయాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తదితర కార్యక్రమాల విజయవంతం అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలి అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో జిల్లాలో మెరుగైన ఫలితాల సాధన కోసం అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం సాధించిన త్యాగ ధనులను మరవ రాదు:

**జి.జి.హేచ్. మహేశ్వరం, వనస్థలీ పురం సూపరిండేంట్స్,**

**డాక్టర్ బి.నాగేందర్, డాక్టర్ క్రిష్ణ.**

**ఆర్. ఎమ్. ఓ డాక్టర్ జయమాల:**

**హైదరాబాద్: ఆగస్టు 15,**

( అక్షర కలం) : దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన త్యాగధనులను మరవరాదు అని మహేశ్వరం, వనస్థలీ పురం ప్రభుత్వ ఆసుపత్రులకి చెందిన సూపరిండెంట్స్ డాక్టర్ బి.నాగేందర్, డాక్టర్ కృష్ణ లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వనస్థలీ పురం



ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిండేంట్స్ బి.నాగేందర్,డాక్టర్ కృష్ణ, ఆర్ఎమ్ఓ జయమాల అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోఫేసర్లు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఆల్ హెచ్.వో.డి.లు నర్సులు, విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# సూర్యాపేట నియోజకవర్గ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**అక్షర కలం ఆగస్టు 15 సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

శంకర్ విలాస్ లో వాణిజ్య భవన్ సెంటర్ నందు 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి నియోజకవర్గ యూనియన్ అధ్యక్షులు పంతంగి కృష్ణ జండా ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో అమరులైన ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే భరతమాత సంకెళ్లను తెంచి స్వతంత్రాన్ని సిద్ధించిందన్నారు వారి ఆశయ సాధనకు అనుకూలంగా మనమందరం కృషి చేయాలన్నారు ఇట్టి కార్యక్రమంలోగౌరవ అద్యక్షులు సాయిని వెంకన్న అద్యక్షులు పంతంగి క్రిష్ణఉపాద్యక్షులు యస్.కే. షబ్బీర్కార్యదర్శి మెరుగు వెంకన్న (ప్రశాంత్) కోషాధికారి వల్లాల జాని సహాయ కార్యదర్శి గంగరబొయిన నరేష్ మహమ్మద్ పాషా దాసరి మల్లేష్ గౌరవ సలహాదారులు జిల్లేపల్లి రాంబాబు ఈదుల సుదర్శన్ గుడగాని అరుణ్ కనుకు మవీన్ కార్యవర్గ సభ్యులు చింత అనిల్, యస్.కే. జహంగీర్ పెరుమాళ్ళ నాగయ్య, బాలసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫసల్వాది జిల్లా పరిషత్ హై స్కూల్లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

అక్షరకలం, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫసల్వాది గ్రామ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ 2024 ఎస్ ఎస్ సి బ్యాచ్ అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులుతులైన విద్యార్థులకు నగదు బహుమానం అందజేశారు. 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లోని వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా శ్రీ పట్నం రవితేజ గ్రామ తాజా,మాజీ ఉప సర్పంచ్ గారి సహకారంతో బహుమతులు అందజేసిన పిఎంకె సభ్యులు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫసల్వాది గ్రామ జడ్పీహెచ్ఎస్ స్కూల్ 2024 %యాజ% అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులుతులైన విద్యార్థులకు, ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నలుగురు విద్యార్థులకు 20000/- రూపాయల నగదు బహుమానం అందజేశారు. అనంతరం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్నం మాణిక్యం ఫౌండేషన్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్నివేళలా ఎన్నో విధాలుగా ఆదుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలోని ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ పెద్దలు,యువత,పీఎంకే సభ్యులు పాల్గొన్నారు.





# మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ....



అక్షర కలం/ ప్రతినిధి :

79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అక్కనపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ స్వతంత్రం 79 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎందరో త్యాగదనుల ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం వారి ఆశయాలను కొనసాగిస్తూ భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు హరిగర్థిరంగు యాత్రలో భాగంగా ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని నినాదంతో వారు ప్రతి ఇంటి పైన జెండా ఎగరవేసి జాతీయ గౌరవాన్ని పెంపొందించే విధంగా గత వీరుల త్యాగాలను స్మరిస్తూ వికసిద్భారత్ ను నిర్మిద్దాం మన దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు. జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటి నరేష్. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి. మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ మడక రవికుమార్. మాజీ సర్పంచ్ మాలోతు రాజకుమార్. ఎస్టి మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్. గూగుల్ తిరుపతి నాయక్. ఇరుగుదిల్ల రాజకుమార్ .తీగల శ్రీనివాస్ గౌడ్. జంగపల్లి శ్రీనివాస్. సాంకే సంతోష్. వేముల ప్రసాద్ .కాశ బోయిన సుమను. బానోత్ అనిల్. చింతల లింగారెడ్డి . సలేంద్ర తిరుపతి.లౌడియా రైనా నాయక్. ముఖిస సమిరెడ్డి . దారణ రాజ్ . ఎడబోయిన శ్రీధర్ రెడ్డి.నేరెళ్ల రమేష్. ప్రభాకర్ రెడ్డి. కొండ్లె సంజీవరెడ్డి. బొంకూరి వెంకటేష్. మిట్టపల్లి కుమార్. జీల కనకయ్య బొడిగ ప్రవీణ్. జంగపల్లి యాదగిరి. దూలం మల్లేశం. జెట్టి జయకృష్ణ. పోలోజు రవీందర్. చొప్పరి కుమార్. ఆవుల కుమార్. జై జవాన్ జై కిసాన్ నినాదాలతో జెండా వందనం సమర్పణ చేయడం జరిగినది.

# జాతీయ జెండా ఆవిష్కరణ......



నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి :

79వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి నల్గొండ క్యాంపు కార్యాలయములో అడిషనల్ %ూా% అమరేందర్, %ూా% రాం ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో , %జుశ% ఎంపీపీ రజిత రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ జగన్ మోహన్ రావ్,అయితగాని స్వామి గౌడ్,నాగులవంచ వెంకటేశ్వర్ రావు, మందడి మధుసూదన్ రెడ్డి,శ్రీరామ దాసు హరి కృష్ణ,కంచరకుంట్ల గోపాల్ రెడ్డి మునాసు వెంకన్న,చిల్కరాజు శ్రీనివాస్,మైనారిటీ లీడర్ బషీరుద్దీన్,హన్ను,పాదూరి ఇంద్ర సేనా రెడ్డి,కట్ట వెంకట్ రెడ్డి, రెగట్టే సైదులు, కత్తుల నర్సింహా,నరేందర్ ,వెంకన్న, సహదేవ్, మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)జి.రమేష్ గారికి మహోన్నత సేవా పథకం ..

**79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ గార్ల చేతుల మీదుగా మహోన్నత సేవా పథకం అందుకున్న నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ జి.రమేష్ ..**



అక్షర కలం/ ప్రతినిధి :

1991 సంవత్సరంలో ఎస్ఐగా ఎంపికై 35 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, తాండూరు, వరంగల్,నిజామాబాద్,ఇంటెలిజెన్స్ విభాగాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తూ నల్గొండ జిల్లాకు డీఎస్పీగా బదిలీ పై వచ్చి స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గా విధులు నిర్వర్తిస్తూ అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది విధులు నిర్వర్తిస్తూ విధినిర్వాహణలో ఇతను చేసిన సేవలను గుర్తించి మహోన్నత సేవా పథకానికి ఎంపిక కావడం జరిగింది. ..

## సాగర్ లో ఘనంగా 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.....

అక్షర కలం / ప్రతినిధి:

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ల 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ లో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , పాఠశాలలో ఉదయం ఎనిమిది గంటలకు జాతీయ జెండాను ఎగరవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. నాగార్జునసాగర్ స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీను నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎస్సై ముత్తయ్య విద్యార్థులకు చాక్లెట్లు , పెన్నులు , పుస్తకాలు బహుమతులుగా అందించారు. ఇరిగేషన్ కార్యాలయంలో సాగర్ డ్యాం ఎస్.ఈ. మల్లికార్జున రావు జెండా ఎగురవేగా , నందికొండ మున్సిపాలిటీలో కమిషనర్ గురు లింగం జాతీయ జెండాను ఎగరవేశారు. బుద్ధవనం లో బుధవారం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య జెండా ఎగురవేగా, మున్సిపాలిటీ లో హిల్ కాలనీ ఐదవ వార్డు మెయిన్ బజార్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ తిరుమల కొండ మోహన్ రావు , వాసు , చిన్ని , శంకర్ , జనార్ధన్, పగడాల నాగరాజు,సాగర్ బాబు ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది.



బి.ఆర్.యస్.పార్టీ నాయకులు రమేష్ జీ ,చంద్రమౌళి ఆధ్వర్యంలో జయశంకర్ భవనం లో జాతీయ జెండాను ఎగరవేశారు.

# రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ 3కే రన్ బ్రోచర్ ని ఆవిష్కరించిన తెలంగాణ స్పోర్ట్స్ చైర్మేన్ కె.శివసేనా రెడ్డి:

హైదరాబాద్: ఆగస్టు 15,( అక్షర కలం):

ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోవు "రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ 3కే రన్ " కి సంబందించిన బ్రోచర్ ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కే. శివ సేనారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మేన్ శివ సేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్య మంత్రి ఇటీవలే స్పోర్ట్స్ కాన్ క్లీవ్ లో ప్రకటించిన 2035 క్రీడావిజన్ని విజయవంతం చేయడానికి కలసి కట్టుగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం నిర్వాహకుడు, ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు దొంతి వినోద్ మాట్లాడుతూ, ఈ యొక్క రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ త్రీ కే రన్ రానున్న 20వ తేది నాడు కొత్త పేట నుండి సరూర్ నగర్ స్టేడియం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కి చెందిన కార్యదర్శి బి.లక్ష్మయ్యా, కోశాధికారి జే.రాజ శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# యాదవ రెజిమెంటును ఏర్పాటు చేయాలి రిజాంగుల అమరులకు ఘనంగా నివాళి



అక్షర కలం /ప్రతినిధి :

ఏప్రిల్ 13న ప్రారంభమైన రిజంగుల రాజ్ కలశ యాత్ర పది రాష్ట్రాల ద్వారా ప్రయాణిస్తూ ఆగస్టు 9న మన తెలంగాణలోనికి ప్రవేశించింది ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద యాదవ సైనికుల అమరులకు ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ యాదవులు యాదవ రెజిమెంటును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు 1962 సంవత్సరంలో భారత చైనా దేశాల మధ్యన జరిగిన యుద్ధంలో భారత్ తరపున 124 మంది యాదవ సైనికులు పాల్గొని విరోచితంగా పోరాటం చేసి 1438 మంది చైనా సైనికులను యుద్ధంలో చంపడం జరిగింది ఈ యుద్ధంలో 114 మంది యాదవ సైనికులు అమరులయ్యారు వీరి త్యాగాలకు గుర్తుగా అహిర్ధామును నిర్మించారు ఈ ప్రాంతం నుండి ఈ అమరవీరుల మట్టిని కలశంగా తయారుచేసి దేశవ్యాప్తంగా ప్రయాణం చేస్తూ వారి త్యాగాలను ధైర్య సాహసాలను దేశభక్తిని ప్రజలకు తెలియజేసేలా వారి త్యాగాలను గౌరవించే విధంగా ప్రచారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో చేస్తున్నారు ఈ సందర్భంగా ఈ యాత్ర మిగతా రాష్ట్రాల గుండా ప్రయాణిస్తూ నవంబర్ 18న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ముగింపు చేయనున్నారు ఈ సందర్భంగా యాదవ భక్తులు వక్తలు మాట్లాడుతూ వెంటనే కేంద్ర ప్రభుత్వం యాదవ రెజిమెంట్ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా అనేక రాజ్యాలను ఏర్పాటు చేసిన ఘనమైన చరిత్ర యాదవులదని కొనియాడుతూ భవిష్యత్తులో యాదవులు అన్ని రంగాలలో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర బాధ్యులు పోచవేని శ్రీహరి యాదవ్ హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైక్ అని శ్రీనివాస్ యాదవ్ సంఘ నాయకులు జక్కుల రమేష్ యాదవ్ బైక్ని వెంకటేష్ యాదవ్ గొర్ల తిరుపతి యాదవ్ యాదవ సంఘం యూత్ నాయకులు రాగి శ్రీనివాస్ యాదవ్ తోకల రవి మాజీ సర్పంచ్ యాదవ్ గొర్ల నరేష్ యాదవ్ సంధ్య వేణి కుమార్ సంఘరాజు విద్యాసాగర్ వికాస్ యాదవ్ ఐలవేణి ప్రసాద్ యాదవ్ వలపు పరశురాములు కొమురెల్లి మధు గోర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల త్యాగ ఫలితమే నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యం

## కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర

## ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అక్షర కలం/ ముదిగొండ:

ముదిగొండ, దేశ స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయుల త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని ముదిగొండ కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం



సిద్ధించిందని అన్నారు. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లాంటి ఎందరో మహనీయుల చరిత్రలను పుస్తక పఠనం ద్వారా తెలుసుకొని భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వారి ఆశయ సాధనకోసం విద్యార్థినులు బాగా కష్టపడి ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే ఆ మహనీయుల త్యాగాలకు అర్థం ఉంటుంది అప్పుడే దేశ అభ్యున్నతికి పాటుపడినవారమౌతామన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్ ఎండి హజ్గర్, అధ్యాపకులు నిర్మల, నాగమణి, స్వాతి, జ్యోతి, ఉమ, రాధ, సఫీయా బేగం, యాస్మిన్, సుజాత, సుమలత(తెలుగు), సుమలత(ఫిజిక్స్), అకౌంటెంట్ మాధవి, పిఈటి సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సాగర్ జలాశయానికి తగ్గిన వరద...

## 14 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల..



అక్షర కలం / ప్రతినిధి:

నాగార్జునసాగర్ లో శుక్రవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సెలవు దినం కావడంతో పర్యటకుల సందడితో నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలు అన్ని పండుగ వాతావరణం చోటు చేసుకుంది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై ఉన్న అన్ని ప్రాజెక్టులు వరద ప్రవాహంతో నిండిపోవడం వలన నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు భారీగా చేరడంతో గత రెండు రోజుల నుండి 26 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం సాయంకాలం నుండి వరద ప్రవాహం తగ్గడంతో అధికారులు విడతల వారీగా గేట్లు బంద్ చేసుకుంటూ శుక్రవారం సాయంకాలంకి 14 గేట్లు 5. ఫీట్ల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**నాగార్జున సాగర్ నీటి సమాచారం :-**

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586.90 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 304టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,476 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 4050 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా నీటి విడుదల లేదు. నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 1,46,296 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 1,44,776 ,క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు...

# బచ్చోడు హై స్కూల్ కు ఓపెన్ టెన్త్. ఇంటర్మీడియట్ పరీక్ష సెంటర్లను మంజూరు చేయించిన హెచ్ఎం కృష్ణ మోహన్ సన్మానం. చేసిన గ్రామ ప్రజలు

అక్షర కలం/ తిరుమలాయపాలెం:

బచ్చోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను చుట్టు గ్రామాల పాఠశాలలకు ఆదర్శంగా ఉండే విధంగా బచ్చోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్య రంగంలో అభివృద్ధి చెందాలని తపనతో తనతో ఉన్న సిబ్బంది ఐక్య చేస్తూ బచ్చోడు పాఠశాల సెంటర్ గా ఉన్నందున ఓపెన్ 10వ తరగతి. ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్. సెంటర్ క్లాస్ సెంటర్లను బచ్చోడు స్కూలుకు తేవటం ఎంతో



అభినందనీయమని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బచ్చోడు స్కూలుకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తున్న హెచ్ఎం కృష్ణమోహన్ గారికి బచ్చోడు గ్రామ ప్రజలు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. రాబోవు రోజుల్లో బచ్చోడు స్కూల్ కి సొంత ఖర్చులతో అభివృద్ధి చేస్తానని కృష్ణమోహన్ గారు అన్నారు. ఈరోజు విద్యార్థిని విద్యార్థులతో. గ్రామ ప్రజలతో. యువతి యువకులతో సన్మానం చేయటం నాకే కాదు నా సిబ్బందికి కూడా గౌరవంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమంచి దయాకర్. తిమ్మిడి హనుమంతరావు. జక్కుల యాదగిరి. గొర్రెపాటి రమేష్. బింగి రమేష్. గొర్రెపాటి వీరస్వామి. కోడి ఎలమంచి. రామనబోయిన సాయి. గొర్రెపాటి గణేష్. గొర్రెపాటి వీరబాబు. ఎరుకలి నరేష్. తిమ్మిడి సైదమ్మ. దేవేందర్. అంగిరేకుల ప్రవళిక. ఆడెపు రమ్య. షర్మిల. కుమారి. స్పందన. లోకేష్ తదితరులు.



# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు పనిచేయాలి...

. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

జిల్లా కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అదనపు కలెక్టర్



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులు కలిసి కట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా మంచి పనితీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన అభయ హస్తం గ్యారెంటీ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణి వంటి వివిధ కార్యక్రమాలు అర్హులందరికీ చేరాలని, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా దోహదపడుతూ అధికారులు పనిచేయాలని ఆదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం

అక్షర కలం /భద్రాచలం

నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి.స్వరం కూడా మారింది. సామాన్యుల నుంచి, ఐఏఎస్ ల వరకు ప్రభుత్వ దవాఖానాకు పయనం కదుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే....భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు.ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు

**సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం ...**

సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు. తల్లి, బిడ్డ క్షేమంగా




ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయినప్పటికీ...బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు

**పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రి ...!**

ఆగస్టు15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యలో తనదైన శైలిలో మార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఫీవో రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా. వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడం అందరి చేత ప్రసంశింప జేసింది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్ మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాపా విజయ్,మిడ్ వైఫ్ విజయం శ్రీ, పుష్పలత హెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సునీత, కళ్యాణి, ఓ.టి అటెండెంట్స్నిర్మల, సుజాత, ఖాజా, శివ%ాణవీూ% డా. సైదులు,డా. చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ ఐఏఎస్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు వివిధ యూనిట్ అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.



# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ**

**ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి





ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయ లకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు. యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దుల పల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సిడి చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.

# జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దు

**నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమాభివృద్ధి యూనియన్ బాధ్యత**

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:







ఖమ్మం, సమాజం పట్ల జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దని, దేశ స్వాతంత్ర్యం కోసం నాడు మహనీయుల పోరాటం, ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా, ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జై జవాన్, జై కిసాన్, 'బోలో స్వాతంత్ర్య భారత్ కి జే' నినాదాలతో జర్నలిస్టులు 'జన గణ మన' గీతం ఆలపించి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, ఆడెపు ఉపేందర్, కలువకొలను హరీష్ రాజు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం, పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సరస్వతీభట్ల సీతారామయ్య, కాపాటి నరేందర్, కొనుగంటి గోవింద్, మందా మోహన్, వల్లూరి సంతోష్ కుమార్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయికుమార్, తళారి సాయికార్తిక్, దూసరి కళ్యాణ్, దండాల ప్రభాకర్ రెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, పులి శ్రీనివాసరావు, ధర్మసోత్ రామకృష్ణ, కూరపాటి నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, వల్లోజు రమేష్ కుమార్, శీలం వెంకటేశ్వరరెడ్డి, బొల్లెపోగు అప్పారావు, రేపాక యాదగిరి, అమరబోయిన ఉపేందర్, గుర్రం మనోజ్, ఎబి న్యూస్ శ్రీను, జెట్టి రోజా పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురారి, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వర్లు, మైస పాపారావు, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, చారి, సీనియర్ జర్నలిస్టు మురళి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను, విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, ఉపేందర్ , సహాయ కార్యదర్శులు గోసుల నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాస్, భాస్కర్, సభ్యులు నాగేశ్వరరావు, సూర్య బ్యూరో సత్యనారాయణ, జర్నలిస్టుల ఆదినారాయణ పాల్గొన్నారు.



# మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయాలి...

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా ఈ దేశాన్ని అప్పులు పాలు చేసి, దేశ సంపద ను తన మిత్రులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా దేశంలో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన అవసరం ఉందని %జూవీ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. %జూవీ% పార్టీ 52 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను సరితా క్లినిక్ సెంటర్ లో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 68 సంవత్సరాల్లో దేశంలో అన్ని మతాల వారు కలిసి మెలిసి జీవించారు అని, కానీ గత 11 సంవత్సరాలుగా భారత దేశంలో మత ఉన్మాదం పెరిగింది అని, దినికి పూర్తి కారణం %దీజీూ, ాూ% లే భాధ్యత తీసుకోవాలి అని విమర్శించారు. లక్షల కోట్లు ప్రజల సొమ్మును అతి కారుచౌకగా తన మిత్రులు అంబానీ, అదానీ లకు అప్పజెప్పారు అని తీవ్రంగా దుయ్యబట్టారు. అమెరికా ట్రంప్ కు స్నేహం పేరుతో దేశంలో అమెరికా దేశం భారత్ పై ఆంక్షలు విధించి , పన్నులు భారాలు వేస్తున్నా మోడీ సైలెంట్ గా వుంటూ సామ్రాజ్యవాదానికి తొత్తుగా మారాడని ఆరోపించారు. ఈ దేశంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని అనుకుంటే వెంటనే ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, భద్రం చిన్న హుస్సేన్ , మల్లికార్జున్ రెడ్డి, సుభాష షఫీ తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం

# జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి :**

79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్ గారు నేడు జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఎగరవేసిన అనంతరం జాతీయ గీతాలాపన ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎందరో స్వాతంత్ర పోరాట యోధుల త్యాగ ఫలితమే మనం ఈ రోజు భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణములో గర్వంగా జరుపుకుంటన్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ , రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సీఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, రాము,శ్రీను నాయక్, మహా లక్ష్మయ్య ,జితేందర్ రెడ్డి ఆర్.ఐ లు సంతోష్,నరసింహ శ్రీనివాస్ యస్.ఐ లు,పోలీసు అధికారులకు సంఘం అధ్యక్షుడు జయరాజు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 79వ స్వతంత్ర దినోత్సవం నిర్వహించిన సిద్దిపేట జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సభ్యులు



**అక్షర కలం / ప్రతినిధి :**

79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు 15-8-2025 సిద్దిపేట జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో అధ్యక్షులు పెందోట భూశంకరచారి ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాక జెండాఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు అనంతరం మాట్లాడుతూ1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ పాలన తర్వాత, అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా భారతదేశం స్వతంత్ర దేశంగా అవతరించింది. ఈ రోజు మనకు స్వీయ పాలన, సార్వభౌమాధికారం మరియు ప్రజాస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను.ఆగస్టు 15న దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటారు అని జిల్లా అధ్యక్షుడు పెందోట భూశంకరచారి జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కట్కోజ్వల భూశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, జిల్లా సోషల్ మీడియా జాల శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ సొల్లేటి ఆంజనేయులు,హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎదులాపురం నవీన్, కో కన్వీనర్ చిలుకూరి రాజేష్, మండల ఉపాధ్యక్షులు వేముల వెంకటరమణ, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగ ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి అనుమాజు ఆంజనేయులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కోడూరి శ్రీదేవి,కోహెడ మండల అధ్యక్షుడు ఆరె కిషోర్, చిగురుమామిడి మండలం అధ్యక్షులు బూర్ల రాజు, అక్కన్నపేట కన్వీనర్ చొప్పరి సంపత్ , తదితరులు జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 9 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ బ్రాంచ్ కి ఉత్తమ సేవలకు గుర్తింపు ప్రశంసా పత్రాలు

**నల్లగొండ,అక్షర కలం ప్రతినిధి :**

79వ స్వతంత్ర వేడుకలు నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం జిల్లా రెడ్ క్రాస్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ శ్రీ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి గారికి ఆర్గాన్ ఐ డొనేషన్స్ సేకరణ గుర్తింపుగాను రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు గారికి యూత్ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ (%=జ ఁ జీ=జ%)మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారికి బ్లడ్ సెంటర్ టెక్నీషియన్ ప్రదీప్ రెడ్డికి మంత్రిగారు ప్రశంసా పత్రాలు అందజేశారు అనంతరం చైర్మన్ లయన్ శ్రీ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ అధ్యక్షులు శ్రీమతి ఇలా త్రిపాటి గారి సూచనలతో జిల్లా వ్యాప్తంగా రెడ్ క్రాస్ సేవలను ప్రజలకు అందిస్తున్నామని ముఖ్యంగా ఆపదలో ఉన్న రోగులకు బ్లడ్ తో పాటు సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ తక్కువ ధరలో అందిస్తున్నామని మహాప్రస్థానం జనరిక్ మందులు ఆక్సిజన్ కాన్సెంటర్స్ యూత్ ద్వారా కాలేజీలో విద్యార్థిని విద్యార్థులకు సిపిఆర్ ట్రైనింగ్ వివిధ అంటూ వ్యాధులపై అవగాహన సదస్సులు ర్యాలీలు తదితర కార్యక్రమం చేపడుతున్నామని అందుకు గుర్తింపుగా ప్రశంసపాత్రులు అందజేయడం చాలా సంతోషమని మునుముందు కూడా జిల్లా మంత్రి కలెక్టర్ గారి సహకారంతో జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలాత్రిపాటి గారు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ రెడ్ క్రాస్ మెంబర్స్ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లాను రాజకీయాలకి అతీతంగా సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి

## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.....



**సూర్యాపేట: అక్షర కలం/ ప్రతినిధి :**

సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి కే నరసింహ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్బంగామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్రీయ గీతాలాపన ఆలపించారు. తదుపరి ప్రజలని ఉద్దేశించి ప్రసంగిస్తుప్రియమైన జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ఉద్యమకారులకు, జిల్లా న్యాయమూర్తులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, పాత్రికేయులకు, కార్మిక, కర్షక, విద్యార్థిని విద్యార్థులు, ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.గాంధీజీ సారథ్యంలో











సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని మహాత్ముడి సారథ్యంలో బయట శతృవులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శతృవులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని,మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నమనిఈ పవిత్రమైన రోజున ఆ త్యాగధనులకు మనస్ఫూర్తిగా జోహార్లు అర్పిస్తూ, అట్టి మహనీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ, పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేయడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం మన జిల్లా లో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మరియు పథకా ల ప్రగతిని మీకు తెలియజేయడానికి నేనెంతో సంతోషిస్తున్నాను...



**మహాలక్ష్మి పథకం:**

ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6 వేల 790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46 వేల 689 కోట్లు సమకూర్చిందని ఈ పథకంలో బాగంగా జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 3 కోట్ల 48 లక్షల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణాన్ని పొంది రూ.191 కోట్ల 78 లక్షల మొత్తాన్ని ఆదా చేసుకోవడం జరిగిందని అన్నారు.

పౌరసరఫరాల శాఖ

ఈ పథకం ద్వారా జిల్లాలో 4 లక్షల 5 వేల 898 మ0ది వినియోగదారులకు 5 లక్షల 52 వేల 43 సిలిండర్లు పంపిణీ చేయబడ్డాయని,ఇందుకు గాను సబ్సిడీ మొత్తం రూ.15 కోట్ల 26 లక్షలు లబ్దిదారులకు అకౌంటు ద్వారా జమ చేయబడినవని తెలిపారు.

సన్న వరిపై రూ. 500 బోనస్:

రాష్ట్రములో 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని జిల్లాలో 2024-25 యాసంగి నందు 7 వేల 266 మంది రైతుల వద్ద మొత్తం 50 వేల 816 మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసి రూ. 25 కోట్ల 41 లక్షల వ్యయం గల బోనస్ ను రైతుల ఖాతా లో జమచేయుట జరిగిందని అన్నారు.

సన్నబియ్యం పంపిణీ పథకం:

70 ఏళ్లుగా %ూణూ% వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి “సన్న బియ్యం” పంపిణీని ప్రారంభించామని రాష్ట్రం లో 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామనిజిల్లాలో 3 లక్షల 26 వేల 57 ఆహారభద్రతా కార్డుదారులకు జూన్, జులై మరియు ఆగస్టు, 2025 మాసమునకు గాను 18 వేల 766 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరిగినదని అన్నారు.





**రేషన్ కార్డులు:**

రేషన్ కార్డు... ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా... భావోద్వేగం.రాష్ట్ర వ్యాప్తముగా ఈ ఏడాది జూలై 14న మన జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి నందు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం జరిగిందని పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోందని ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 36 వేల 812 కొత్త రేషన్ కార్డులను జారీ చేయడము జరిగినది మరియు వీటితో పాటు 70 వేల 932 సభ్యులు పేర్లను చేర్చడ0 జరిగి0దని అన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

బీజేపీ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన బత్తుల శంకర్ బాబు...





**అక్షరకలం/ ప్రతినిధి :**

ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతం అలపించి, భారత మాతకు జై నినాదాలతో ఉత్సాహంగా సాగాయి. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, ఆనందంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి గౌ.శ్రీ. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం 3 వ ఆర్థిక శక్తిగా ఎదుగోతుందని, ప్రపంచ స్థాయిలో భారత్ మన్ననలు పొందుతుందని చెప్పారు. దేశంలో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న 25 కోట్ల మందిని పేదరికం నుంచి అభివృద్ధి బాటలోకి తీసుకోవచ్చింది మోదీ ప్రభుత్వం అని, సుపరిపాలన అందిస్తూ, ప్రపంచ స్థాయిలో భారత్ ప్రగతిని పెంచుతున్నారని తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏడాదికి 6 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. ప్రతి పేదవాడికి 6 కిలోల బియ్యం అందజేస్తున్న ఘనత నరేంద్ర మోదీ గారదని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్లు పైగా పేదవారికి స్వంత ఇండ్లు నిర్మించారని తెలిపారు. పట్టణీకరణ వేగంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో, పట్టణాలకు కేంద్ర గ్రాంట్స్ ద్వారా నిధులు అందజేస్తూ, పట్టణాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ, పేదవారి అభ్యున్నతికి కృషి చేస్తుంది మోదీ ప్రభుత్వం తెలిపారు. హుస్నాబాద్ పట్టణ ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, పూదరి వెంకటేష్, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్,కాదాసు నర్సయ్య, పోలోజు రవీందర్, అశాడపు శ్రీనివాస్,నారోజు నరేష్, పోగుల గణేష్,మహిళా నాయకురాలు లకావత్ శారద, సుదగోని చిన్మాయి, జక్కన్నపల్లి ప్రియాంక, కీర్తన, టౌన్ కార్యవర్గ సభ్యులు దాసారి బాలకృష్ణ, చీకట్ల మహేష్,చిలుపూరి రాజేష్,బీసా శ్రీకాంత్, ఓం ప్రకాష్ చారీ, గోళ్లపల్లి అరుణ్ కుమార్, బూత్ అధ్యక్షులు వరికోలు నాగరాజు, మోర రమేష్, నాయకులు లావుడ్య వీరా నాయక్, వొద్ధిరాల అశోక్, భూక్యా నవీన్ నాయక్, సత్యం, పోలోజు బిక్షపతి, నాయకులు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి.....



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మంత్రి జిల్లా ప్రజలకు తన సందేశం ద్వారా వినిపించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఎం ఏ, ఆఫీజ్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,అదనపు ఎస్పీ రమేష్, ఏసిపి మౌనిక, జిల్లా సీనియర్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు ,హాజరయ్యారు.

## 79,వ స్వతంత్రం దినోత్సవ శుభాకాంక్షలు....

**అక్షరకలం/ ప్రతినిధి :**

మునుగోడు ఎమ్మెల్యే రెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి క్యాంప్ ఆఫీస్ నందు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నాంపల్లి యూత్ కాంగ్రెస్ లియువత యువకులు ఇటి కార్యక్రమంలో పాల్గొన్నారు..



# జిల్లా గ్రంధాలయ కేంద్రంలో శుక్రవారం 1.5 కోట్ల రూపాయలతో నూతన భవన నిర్మాణ పనులకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన....

**సూర్యాపేట,అక్షర కలం/ ప్రతినిధి :**

79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచి పనిని ప్రారంభం చేయపోతున్నానని ప్రజాప్రతినిధులు నన్ను కలవటానికి వస్తే పూల బొకే, శాల్వాలు తీసుకొనిరాకుండా ఆ డబ్బులను జిల్లా గ్రంధాలయ సంస్థకి ఇవ్వాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సూర్యాపేట పట్టణంలో జిల్లా గ్రంధాలయ కేంద్రంలో శుక్రవారం 1.5 కోట్ల రూపాయలతో నూతన భవన నిర్మాణ పనులకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ భావితరాలకి మంచి విద్యను అందజేసేందుకు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తానని మంత్రి అన్నారు.జిల్లా గ్రంధాలయ సంస్థకి 1.5 కోటి రూపాయలతో నూతన భవనం, 1.0 కోటి రూపాయలతో మౌళిక వసతులు కి ఇప్పటికే మంజూరు చేశానని అదనంగా మరో కోటి రూపాయలను ఎస్ డి ఎఫ్ నిధుల నుండి మంజూరు చేస్తాననని, ఈ పనులు 6 నెలలో పూర్తి చేయాలని అన్నారు.సమాజం లో మార్పు కొరకు పేద



గిరిజన విద్యార్థుల కొరకు సైదా నాయక్ నిర్వహించే గ్రంధాలయం కి 10 లక్షల రూపాయలు మంజూరు చేసారు.పెన్ పహాడ్, తుంగతుర్తి, మోతే, గరిడేపల్లి, పెన్ పహాడ్ లలో గ్రంధాలయాల నిర్మాణానికి, కోదాడ, హుజూర్ నగర్ లో అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు తీసుకొని వస్తే రేపు సాయంత్రం లోపు మంజూరు చేస్తానని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఏమి కావాలన్నా వ్యక్తిగతంగా సహాయం చేస్తానని, విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో మంచిగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాక్షించారు.. రాత్రిపూట గ్రంథాలయాలు ఎక్కువ సేపు పని చేసేలా అదనంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది ని నియమించుకునేందుకు నిధులు మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు.తదుపరి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకి మంచిగా చదువుకునేందుకు నేను చదువుకున్న ఆర్కిటెక్చర్ సబ్జెక్ట్ ఊయోగించి ఆదర్శమైన గ్రంధాలయం నిర్మించేలా డిజైన్ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ చేవిటి వెంకన్న యాదవ్,గ్రంధాలయాల సెక్రటరీ బాలమ్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**అక్షర కలం / ప్రతినిధి:**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. జడ్పీ సీఈఓ వివి అప్పారావు, ఆర్డీఓ వేణుమాధవ్,జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# మునుగోడులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిల్ పంపిణీ




**మునుగోడు, ఆగస్టు 15: అక్షర కలం /ప్రతినిధి :**

లయన్స్ క్లబ్ మునుగోడు ఆధ్వర్యంలో, మునుగోడు మండలంలోని నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఈరోజు (15-08-2025) జిల్లా పరిషత్ పాఠశాల మునుగోడులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 8 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నారబోయిన రవి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యలో ముందుకు సాగడానికి ఈ సైకిళ్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంలో క్లబ్ సెక్రటరీ లయన్ పాలకూరి నర్సింహా, ట్రెజరర్ లయన్ మిర్యాల వెంకటేశం, 1వ వైస్ ప్రెసిడెంట్ మిర్యాల వెంకటేశ్వర్లు, 2వ వైస్ ప్రెసిడెంట్ అనంత స్వామి గౌడ్, సభ్యులు లయన్ మిర్యాల శ్రీనివాస్, లయన్ నారబోయిన సుధాకర్, లయన్ కుమార స్వామి, లయన్ మిర్యాల మధుకర్, లయన్ కొంగరి కృపానందం పాల్గొన్నారు.పాఠశాల హెడ్‌మాస్టర్ అశోక్, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, అంబటి సత్తయ్య తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు.

# అమరుల భవన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన సిపిఐ....

**అక్షర కలం/ ప్రతినిధి :**

ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎగ్గోజు సుదర్శన్,సహాయ కార్యదర్శి రోల్ల భాగ్యలక్ష్మి, సిపిఐ మండల,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతాం

మని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి







**నల్గొండ అక్షర కలం/ ప్రతినిధి :**

శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాల వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెంట్ ఆల్ఫాన్సెస్ పాఠశాల వద్ద ప్రతిరోజు విద్యార్థులతో రద్దీగా ఉంటుందని, ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకుగాను పాదాచారుల వంతెనను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో రహదారులతో పాటు ,మురికి కాలువలు, సిసి రోడ్లు వంటివి నిర్మిస్తున్నామని, పట్టణాన్ని ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాదాచారుల వంతెన వల్ల ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండడమే కాకుండా, ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్రంలో నల్గొండ జిల్లాలో రహదారుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై వివరించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ, ముగింపు సమయంలో ఎక్కువ సందడి నెలకొంటుందని, అప్పుడు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉందని, పాదాచారుల వంతెన నిర్మించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. అయితే విద్యార్థులు పోటీపడి రోడ్డును దాటేందుకు ప్రయత్నించవద్దని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు రోడ్డు భద్రతపై తెలియజేయాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతినిత్యం 1000 నుండి 2000 మంది పిల్లలు ఈ పాఠశాల వద్ద రోడ్డు దాటడం వంటివి చేస్తున్నారని, ఇది ఎంతో ప్రమాదకరమని గుర్తించి పాదాచారుల వంతెన మంజూరు చేయడం సంతోషమని అన్నారు. పాదాచారుల వంతెన విద్యార్థులకే కాకుండా, రోడ్డును దాటి వెళ్లే వారికి, ప్రమాదాలు నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955